క్లుప్తంగా

20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మేయర్ సురేష్ బాబు

కడప కార్పొరేషన్ : కడప నగరం 2వ డివిజన్‌లోని దేవునికడపలో టీడీపీ నుంచి 20 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆదివారం 2వ డివిజన్ కార్పొరేటర్ సుబ్బారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, ఏ. రామక్రిష్ణ, రామసుబ్బయ్య, సుబ్బరాయుడు ఆధ్వర్యంలో మేయర్ సురేష్ బాబు సమక్షంలో వారు వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో ఒంటేరు సూరి, రామాంజి, సురేంద్ర, పెద్ద సుబ్బయ్య, రామాంజనేయులు, నాగేష్, రామచంద్రయ్య, హేమ కిట్టయ్య, వెంకటేష్, రామాంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

వైఎస్ఆర్‌సీపీకి అండగా నిలవండి

వీరపునాయునిపల్లె : ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలని డాక్టర్ ఇసి గంగిరెడ్డి కుమారుడు ఇసి దినేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గోనమాకులపల్లె గ్రామంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం అందించనటువంటి సుపరిపాలన సీఎం వైఎస్ జగన్ అందించారన్నారు. దేశంలోనే ఆదర్శవంతమైన పాలన అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనన్నారు. జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు కూటమి చెబుతున్న అబద్ధపు హామీలను నమ్మి మోసపోవద్దన్నారు. గతంలో అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. హామీలను తుంగలో తొక్కారన్నారు. రైతులను, మహిళలను మోసం చేశారన్నారు. ఇప్పుడు మళ్లీ మోసం చేసేందుకు వస్తున్నారని.. ప్రజలు చంద్రబాబును నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, సర్పంచు సురేంద్రయాదవ్, మాజీ సర్పంచు పుల్లారెడ్డి, స్థానిక నాయకులు రామక్రిష్టారెడ్డి, గోవిందురెడ్డి, సుధాకర్, శ్రీకాంత్, బ్రహ్మయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

సంక్షేమానికి పట్టం కట్టండి



చెన్నూరు : బలసింగాయపల్లెలో ప్రచారం చేస్తున్న నవ్యతేజ రెడ్డి

చెన్నూరు : అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టాలని ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి కోడలు పోచంరెడ్డి నవ్యతేజ రెడ్డి అన్నారు. ఆదివారం ఆమె మండలంలోని కనపర్తి, బలసింగాయపల్లిలలో ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ మాసీమ బాబు, రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి, ఎంపీటీసీ రఘు రామిరెడ్డి, సొరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకురాలు బి. భాగ్యమ్మ, సాయి కుమార్ రెడ్డి, వాసు, ఈశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, ఆర్‌వీఎస్ఆర్, ఆర్ఎస్ఆర్, ద్వారకనాథరెడ్డి పాల్గొన్నారు.

- ఉప్పరపల్లిలో గుమ్మా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నరసయ్య యాదవ్, సొసైటీ డైరెక్టర్ గాజులపల్లె సంపూర్ణ రెడ్డి, నవనీశ్వర్ రెడ్డి, కొండారెడ్డి, ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి



ప్రజలతో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ

కమలాపురం: ప్రతి ఒక్కరు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) లోసారి సుధాకర్ తెలిపారు. ఆదివారం మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలున్న దేవరాజుపల్లె, లేటపల్లె, చిన్నపుత్త, పాడదుర్తి తదితర గ్రామాలను ఆయన పరిశీలించారు. ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ప్రతి గ్రామంలో ప్రశాంత వాతావరణం కల్పించామని, తాము అండగా ఉంటామని ప్రజలకు ఆయన భరోసా కల్పించారు.

వల్లూరు.. సౌకర్యాల జోరు

వల్లూరు మండలం.. వసతుల కల్పనతో అభివృద్ధి పథంలో దూసుకెళుతోంది. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం సచివాలయాలు.. ఆర్‌బీకేలు.. విలేజ్ హెల్త్ క్లినిక్‌లతో ప్రజలకు ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను చేరువ చేసింది. ఇవేగాక .. విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేశారు. రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చారు. డ్రైనేజీలు ఏర్పాటు చేశారు. నాడు–నేడుతో బడులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నీటి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఇలా.. అన్ని సౌకర్యాలతో కొత్త అందాలను సంతరించుకుంది.

– వల్లూరు





గోసులవారిపల్లె వద్ద నిర్మించిన కల్వర్టు (ఇన్‌సెట్) బీచువారిపల్లె వద్ద నిర్మించిన వంతెన

దశాబ్దాల సమస్య పరిష్కారం..

కోట్లూరు పంచాయతీ పరిధిలోని బీచువారిపల్లె వంకపై వున్న కల్వర్టు వర్షాలకు తరచూ తెగిపోతుండడంతో రాకపోకలు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడేవారు. ప్రభుత్వం రూ. 1.30 కోట్ల వ్యయంతో వంతెనను ఏర్పాటు చేసింది. దీంతో వల్లూరు మండలంలోని కోట్లూరు, చింతలపత్తూరు, బాకరాపురం, ఖాజీపేట మండల పరిధిలోని కొమ్మలూరు ప్రజలు ఖాజీపేటకు వెళ్లడానికి, బీచువారిపల్లె ప్రజలు పంచాయతీ కేంద్రమైన కోట్లూరుతో బాటు కమలాపురం వెళ్లడానికి, రైతులు తమ భూముల వద్దకు పోవడానికి సౌకర్యవంతగా మారింది.

- జింకల వంకపై నల్లపురెడ్డిపల్లె వద్ద రూ. 38 లక్షల వ్యయంతో, గోసులవారిపల్లె వద్ద రూ. 20 లక్షల వ్యయంతో డీ కొత్తపల్లె వద్ద రూ .10 లక్షల వ్యయంతో కల్వర్టులను నిర్మించారు.

రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత..

- కడప తాడిపత్రి ప్రధాన రహదారి నుండి కడప – పులివెందుల రహదారిని కలుపుతూ దుగ్గాయపల్లె, పెద్దపుత్త, పైడికాలువ, దిగువపల్లె గ్రామాల మీదుగా వున్న సింగిల్ రోడ్డును రూ. 20 కోట్ల వ్యయంతో డబుల్ రోడ్డుగా మార్చారు. దీంతో కమలాపురం, ప్రొద్దుటూరు ప్రాంతాలకు చెందిన ప్రజలకు యోగి వేమన యూనివర్శిటీకి వెళ్లడానికి, పుణ్య క్షేత్రమైన పొలతలకు వెళ్లడానికి సౌకర్యవంతంగా మారింది.
- చెరువుకిందిపల్లె నుండి పుల్లారెడ్డిపేట, తప్పెట్ల, చిన్న లేబాక, బక్కిరెడ్డిపల్లె, పెద్ద లేబాక, రాగిమాకుల పల్లె మీదుగా చిన్న నాగిరెడ్డిపల్లె వరకు రూ.1.2 కోట్ల వ్యయంతో తారు రోడ్డు నిర్మించారు.
- రూ.22.20 కోట్ల వ్యయంతో వల్లూరు నుండి ఉప్పరపల్లె వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.
- సుమారు రప. 3 కోట్ల వ్యయంతో మండలంలోని వివిధ గ్రామాల్లో సీసీ రోడ్లను నిర్మించారు.

గత 5 సంవత్సరాల్లో వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందినవారి వివరాలు		
పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	లబ్ధి (రూ. కోట్లలో)
జగనన్న అమ్మ ఒడి	3,075	13.84
జగనన్న విద్యా దీవెన	2,415	8.20
జగనన్న వసతి దీవెన	1,858	3.34
వైఎస్సార్ రైతు భరోసా	4,486	22.52
ఉచిత పంటల బీమా	2,136	9.17
సున్నా వడ్డీ పంట రుణాలు	2,156	0.80
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	4,211	14.93
వైఎస్సార్ పెన్షన్ కానుక	5,134	50.09
వైఎస్సార్ చేయూత	1,497	6.90
వైఎస్సార్ ఆసరా	5,168	27.80
వైఎస్సార్ సున్నా వడ్డీ (మహిళా సంఘాలు)	5,767	3.32
వైఎస్సార్ కాపు నేస్తం	42	0.20
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	647	1.79
వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా	11	0.10
వైఎస్సార్ ఆరోగ్య శ్రీ	1,807	6.27
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	670	0.67
ఇంటి నిర్మాణానికి (నేరుగా చెల్లింపు)	454	0.57
వైఎస్సార్ బీమా	75	1.26
వైఎస్సార్ వాహన మిత్ర	293	0.78
వైఎస్సార్ నేతన్న నేస్తం	250	2.55
జగనన్న చేదోడు	194	0.45
తెల్ల రేషన్ కార్డుదారులకు కోవిడ్ సాయం	7,629	0.76
జగనన్న తోడు (వడ్డీలు)	997	0.04

విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం..



దుగ్గాయపల్లెలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్

మండలంలో లో ఓల్టేజ్ సమస్యను అధిగమించి ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయడంతో బాటు రైతులకు వ్యవసాయానికి త్రీ ఫేజ్ విద్యుత్‌ను పగటి పూట 9 గంటల పాటు సరఫరా చేయడం కోసం దుగ్గాయపల్లె వద్ద 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను నిర్మించారు. రూ. 4 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ సబ్ స్టేషన్‌తో మండలంలోని పలు గ్రామాలకు ప్రయోజనం కలిగింది.

ప్రజల ముంగిటకు వైద్య సేవలు..



కొప్పోలులోని విలేజ్ హెల్త్ క్లినిక్

ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వైద్య సేవలను ప్రజల ముంగిట అందించాలనే ప్రధాన ధ్యేయంతో డా వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసింది. ప్రతి రెండు వేల జనాభాకు ఒక గ్రామ సచివాలయాన్ని ఏర్పాటు చేసిన ప్రభుత్వం, పీహెచ్‌సీ వున్న గ్రామాలను మినహాయించి ప్రతి సచివాలయ పరిధిలో ఒక విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను ఏర్పాటు చేసింది. ఒక్కో విలేజ్ హెల్త్ క్లీనిక్‌కు రూ. 20.80 లక్షల వ్యయంతో అన్ని రకాల సౌకర్యాలతో కూడిన భవనాన్ని మంజూరు చేసింది. వైద్య సేవలు అందించడానికి ఒక ఏఎన్ఎమ్‌తో బాటు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ను నియమించింది.

విద్యారంగంలో విప్లవం



వల్లూరులో నాడు నేడు కింద అభివృద్ధి చేసిన పాఠశాల

ప్రభుత్వం విద్యా విధానంలో ఓ విప్లవానికి శ్రీకారం చుట్టింది. మన బడి నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేశారు. విడతల వారీగా ప్రభుత్వ పాఠశాలలను అన్ని హంగులతో ఆధునీకరించి, ఆరోగ్యకర వాతావరణాన్ని తీర్చి దిద్దారు. తరగతి గదులను అందంగా మార్చడంతో బాటు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించి ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. ప్రహరీలను నిర్మించడంతో బాటు వివిధ రంగుల్లో అందమైన చిత్రాలతో ఆకర్షణీయంగా మార్చారు. నేలబారు చదువులకు స్వస్తి చెప్పి ప్రతి విద్యార్థి కూర్చోవడానికి సౌకర్యవంతమైన డెస్కులను ఏర్పాటు చేశారు. డిజిటల్ విద్యను విద్యార్థులకు చేరువ చేశారు.

సచివాలయాలతో ప్రజల ముంగిటకే సేవలు..



వల్లూరు సచివాలయ భవనం

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తీసుకురావాలన్న ఆలోచనతో ప్రభుత్వం సచివాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ప్రతి 2వేల జనాభాకు ఒక సచివాలయం ఏర్పాటు చేశారు. సచివాలయాల్లో 10–12 శాఖల అధికారులను నియమించారు. అన్ని రకాల సేవలను ప్రజల ముంగిటే అందిస్తున్నారు. కుల, ఆదాయ, జనన, మరణ ధృవ పత్రాలతో బాటు రేషన్ కార్డులు, రిజిస్ట్రేషన్ల వరకు అన్ని రకాల సేవలను గ్రామ స్థాయిలోనే తక్కువ సమయంలోనే అందిస్తున్నారు. పెన్షన్‌లను ఇంటి వద్దే అందిస్తున్నారు.

డ్రైనేజీల నిర్మాణం..

ప్రభుత్వం పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇస్తూ కాంక్రీట్ డ్రైనేజీ కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వర్షపు నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్న ప్రాంతాలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ డ్రైనేజీ కాలువలను నిర్మించింది. ప్రజల కోరిక మేరకు పలు గ్రామాల్లో సిమెంట్ రోడ్లతో పాటు డ్రైనేజీ కాలువలను కలిపి నిర్మించడానికి చర్యలు చేపట్టింది. మండలంలోని దుగ్గాయపల్లె, దిగువపల్లె, గోటూరు, ఆదినిమ్మాయపల్లె, ఏ ఓబాయపల్లె, నల్లపురెడ్డిపల్లె తదితర గ్రామాల్లో సుమారు రూ 3.11 కోట్ల నిధులతో సిమెంట్ కాంక్రీట్ డ్రైనేజీ కాలువల నిర్మాణాలను పూర్తి చేశారు.

అందరికీ తాగునీరు..



వల్లూరులో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు

వివిధ గ్రామాలకు తాగు నీటి సరఫరా చేయడానికి గానూ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అవసరమైన గ్రామాల్లో ఫిల్టర్ పాయింట్లు వేసి కొత్త మోటార్లను ఏర్పాటు చేయడమే కాక పైపు లైను నిర్మాణాలను చేపట్టింది. అవసరాన్ని బట్టి కొత్త ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించడానికి చర్యలు చేపట్టింది. మండలంలోని వివిధ గ్రామాల్లో సుమారు 70 లక్షల రూపాయల వ్యయంతో తాగు నీటి సరఫరాకు అవసరమైన పనులను చేపట్టారు. వల్లూరు హరిజన వాడలో 60 వేల లీటర్ల సామర్థ్యంతో ఓవర్ హెడ్ ట్యాంకు, వెంకటేశాపురం, దుగ్గాయపల్లె, పెద్దలేబాక, పైడికాలువ, తొల్ల గంగనపల్లె తదితర గ్రామాల్లో పైపు లైను నిర్మాణ పనులను చేపట్టారు.

అన్నదాతలకు వెన్నుదన్ను..



దిగువపల్లెలోని ఆర్‌బీకే

ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఊపిరి పోస్తూ ప్రతి గ్రామ సచివాలయానికి అనుబంధంగా ఒక రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఒక్కో ఆర్‌బీకేకు రూ. 21. 80 లక్షల చొప్పున నిధులను మంజూరు చేసి అన్ని రకాల సౌకర్యాలతో భవనాలను నిర్మించడానికి చర్యలు చేపట్టింది. రైతులకు పంటల సాగుకు అవసరమైన విత్తనం నుండి పండించిన పంటలను విక్రయించుకునే వరకు అన్ని విధాలుగా ఉపయోగపడుతోంది.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



ఓటు వేసేందుకు క్యూ లైన్లలో ఉన్న పీఓ, ఏపీఓ, ఓపీఓలు

కమలాపురం : కమలాపురం నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రశాంతంగా సాగింది. స్థానిక జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో కట్టుదిట్టమైన పోలీసు భద్రత మధ్య పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి చేరుకున్న ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది పీఓ, ఏపీఓ, ఓపీఓలు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు బారులు తీరారు. మొత్తం 1119 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 1025 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 91.6శాతం పోలింగ్ నమోదైందని ఏఆర్ఓ సుబ్రమణ్యం తెలిపారు. వివిధ కారణాలతో పోలింగ్‌కు హాజరు కాని ఎన్నికల సిబ్బంది సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఆయన తెలిపారు. అలాగే రెండో రోజు ఎమర్జెన్సీ సేవలు అందించే పోలీస్, మెడికల్ తదితర శాఖల సిబ్బంది కూడా సోమవారం తమ ఓటు హక్కు వినియోగించుకుంటారని ఆయన తెలిపారు. జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) లోసారి సుధాకర్ పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నోడల్ అధికారి ఎస్. సుధాకర్, సీఐలు రామక్రిష్టారెడ్డి, దేవ కిరణ్, పార్థసారధి, ఎస్ఐ హృషికేశ్వర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సర్వేలన్నీ వైఎస్సార్ సీపీ వైపే

2024 ఎన్నికల సర్వేలన్నీ వైఎస్సార్ సీపీకే అనుకూలంగా ఉన్నాయని, 175 స్థానాలు కైవసం చేసుకోవడంతో పాటు తాను హ్యాట్రిక్ సాధించి చరిత్ర సృష్టిస్తానని కమలాపురం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. జగనన్న చేసిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

ఒక్క ఓటు కూడా ఇన్‌వ్యాలిడ్ కాకూడదు

కమలాపురం : పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో ఒక్క ఓటు కూడా ఇన్‌వ్యాలిడ్ కాకూడదని ఆర్ఓ గణేష్ కుమార్ తెలిపారు.

ఆదివారం స్థానిక జడ్పీ గర్ల్స్ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను ఆయన పర్యవేక్షించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఒక్క ఓటు కూడా ఇన్‌వ్యాలిడ్ కాకూడదన్న ఉద్దేశంతో రెండు హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించామన్నారు. సోమవారం పోలీస్, ఎమర్జెన్సీ సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటారన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



2వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మేయర్ సురేష్ బాబు

కడప కార్పొరేషన్ : కడప అసెంబ్లీ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ఆదివారం ఉదయం ఖాదర్‌ఖాన్ కొట్టాలులో, సాయంత్రం 40వ డివిజన్‌లోని మరియాపురం, ఎస్టీ జోసెఫ్ కాలేజ్ గేట్‌వద్ద ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబును నమ్మి ఓటేస్తే ఇప్పుడు వస్తున్న ఏ పథకాలు అందవని హెచ్చరించారు. ప్రజలు రెండు ఓట్లు వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో 50వ డివిజన్ ఇన్‌చార్జి కె. రాజశేఖర్‌రెడ్డి, 40వ డివిజన్ కార్పొరేటర్ బాలస్వామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు శివకేశవ, రామ్మోహన్ రెడ్డి, కె. శివయాదవ్, ఏ1 నాగరాజు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేద్దాం– మేయర్

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్నను మళ్లీ సీఎం చేయాలని మేయర్ సురేష్‌బాబు కోరారు. దేవుని కడపలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ కార్పొరేటర్ ఎం. సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రామక్రిష్ణ, ఆర్. చెన్నయ్య, ఆర్‌వీ రమణ, గోపాలక్రిష్ణ, మదన్‌మోహన్‌రెడ్డి, బి. క్రిష్ణారెడ్డి, పత్తిరాజేశ్వరి, విజయకుమారి పాల్గొన్నారు.



40వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజద్‌బాషా

- అన్ని పథకాలు ఇస్తున్న జగనన్నకే ఓటు వేయాలని 13వ డివిజన్ కార్పొరేటర్ ఎం. రామలక్ష్మణ్‌రెడ్డి అన్నారు. స్థానిక అరవిందనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
- కడప నగరం 49వ డివిజన్లోని ఆలంఖాన్‌పల్లెలో డిప్యూటీ సీఎం అంజద్‌బాషా అల్లుడు ఉమైర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్ ఇన్‌చార్జి మధువర్ధన్‌రెడ్డి, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగనన్నే రావాలి



వల్లూరు ఎస్సీ కాలనీలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, రాజోలు వీరారెడ్డి



ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, ఆర్టీసీ ఛైర్మెన్ మల్లికార్జునరెడ్డికి గజమాలతో స్వాగతం



వల్లూరులో జరిగిన ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వీర శివారెడ్డి

వల్లూరు : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు కుల మతాలు, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నా, అభివృద్ధి జరగాలన్నా జగనన్నే మళ్లీ సీఎం కావాలని ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర ఛైర్మెన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన వల్లూరు, వల్లూరు ఎస్సీ కాలనీల్లో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే వీర శివారెడ్డి, ప్రభుత్వ పరిశ్రమల సలహాదారులు రాజోలు వీరారెడ్డి, మాజీ డీసీసీబీ ఛైర్మెన్ అనీల్ కుమార్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రజలు వారికి భారీ జనసందోహం మధ్య కోలాట ప్రదర్శనలతో ఘనంగా స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించారు. అనంతరం వారు ఇంటింటికీ తిరిగి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ వైఎస్ఆర్‌సీపీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి, కమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పీ రవీంద్రనాథరెడ్డిలను గెలిపించడం ద్వారా జగనన్నకు మద్దతుగా నిలవాలని ఓటర్లను అభ్యర్థించారు.

జగన్ మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు కొనసాగుతాయని, పెన్షన్‌దారులకు ఇంటి వద్దే పెన్షన్ అందుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, పార్టీ నేతలు గుర్రంపాటి సుబ్బారెడ్డి, అమర్‌నాథరెడ్డి, కిషోర్ కుమార్, పిచ్చిరెడ్డి, వీరారెడ్డి, విశ్వనాథరెడ్డి, శివ రామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, నందిమండల మోహన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, పాల సుబ్బారెడ్డి, ఎంపీటీసీలు గంగయ్య, సుబ్బరాయుడు, మండల కో ఆప్షన్ సభ్యులు మహబూబ్ బాషా, లోకేశ్వర్ రెడ్డి, ఓబుల్‌రెడ్డి, ఓబులేసు , రమణారెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం.. ముమ్మరం

వీరపునాయునిపల్లె : ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించండని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఓటర్లను కోరారు. ఆదివారం మండలంలోని అయ్యవారిపల్లె, లింగాల గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకొంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, స్థానిక నాయకులు విశ్వనాథరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, నందకుమార్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, ప్రతాప్ యాదవ్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అయ్యవారిపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

అభివృద్ధి ప్రదాతకు అండగా నిలవండి



చింతకొమ్మదిన్నె : ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ రమ్యతా రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి



కమలాపురం: ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి అరుణమ్మ,

చింతకొమ్మదిన్నె : అభివృద్ధిని చూసి వైఎస్ఆర్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి తనయురాలు డాక్టర్ రమ్యతా రెడ్డి, ఆయన అల్లుడు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి ఓటర్లను కోరారు. ఆదివారం మండలంలోని బుగ్గలపల్లి పంచాయతీ పరిధిలో గల గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గూడ ప్రభాకర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్ రెడ్డి , సీనియర్ నాయకుడు కర్నాటి సత్యనారాయణ రెడ్డి, ఎంపీటీసీ మునయ్య, సర్పంచ్ నాగముని, నాయకులు గూడా సదానంద రెడ్డి, గూడా రాజశేఖర్ రెడ్డి, గూడా కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బుసిరెడ్డి నీలకంఠారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమలాపురం : కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి సతీమణి అరుణమ్మ, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సతీమణి సమతారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆదివారం ఉదయం సమతారెడ్డి పట్టణంలోని చౌక్ సెంటర్, పకీర్ వీధి, పొట్టి శ్రీరాములు వీధి, క్రిష్ణా నగర్ తదితర కాలనీల్లో ప్రచారం చేశారు. సాయంత్రం అరుణమ్మ తన కుమార్తె, అల్లుడు డా.రమ్యతారెడ్డి, డా. విజయభాస్కర్ రెడ్డిలతో కలసి 20వ కౌన్సిల్ వార్డు పరిధిలోని గిడ్డంగి వీధి, తెలుగు వీధి, బ్రాహ్మణ వీధి తదితర కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, గంగాధర్ రెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఇస్మాయిల్,హిదాయత్, సాదిక్, నిఖిల్‌రెడ్డి, ఇర్ఫాన్, దేవదానం, మస్తానయ్య, లక్ష్మీ నారాయణరెడ్డి, కొండారెడ్డి, విజయేంద్రారెడ్డి, సుబ్బన్న, కుమార్‌రెడ్డి, కళ్యాణ్, జిలాన్, షావలి, గౌస్ మున్నా, సురేష్, శివక్రిష్టారెడ్డి, విశ్వం, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.